


'ఉమ'

# సుబ్బారావు-కుటుంబనియంత్రణ

'సుజా! సుజా!'

'ఏమిటి నాథా! ఈ గావు కేకలు' అంటూ వంటింట్లోంచి తడి చేతులు చీర కొంగుకి తుడుచుకుంటూ వచ్చి సుబ్బారావు ఎదురుగా నిలబడింది సుజాత ఉరఫ్ సుబ్బలక్ష్మి.

'చూడు బంగారం మనం ఇవాళ్టినుంచి ఒక మహత్తర ప్రణాళిక అమలులో పెట్టాలి' అన్నాడు సుబ్బారావు సీరియస్‌గా.

'చూడు నాథా! నీకు మరోసారి వార్నింగు ఇస్తున్నాను నా పేరు సుజాత. అసలు పేరు సుబ్బలక్ష్మి. కాని నువ్వు ఇదేదీ కాకుండా బంగారం, సింగారం అంటే నా కేదోగా వుంటుంది. ఇలాంటి పిచ్చి పిచ్చి పేర్లతో పిలుస్తే నేను పలకను.'

'కోపం తెచ్చుకోకు కావేరి.'

సుజాత నిట్టూర్చింది. మూతి బిగించి ఓ క్షణం నిలబడి తర్వాత, 'సరే ఏదో చెప్తున్నావు ఏమిటి. త్వరగా చెప్పు నా కవతల చచ్చేంత పనుంది. వంటిల్లంతా సర్దుకోవాలి. అన్నీ ఎక్కడివక్కడే వున్నాయి' అంది.

'ఇవాళ్టినుంచి మహో ప్లాను అమలులో పెట్టాలి' అన్నాడు సుబ్బారావు టెక్కుగా చూస్తూ.

'అప్పట్టు మీకు ఇందాక కాఫీ ఇచ్చినప్పుడు బాగానే వున్నావు కదా.'

'అంటే ఈ లోపున నాకు పిచ్చి పట్టిందనా.'

'అబ్బే, కాదమకో.'

'నువ్వేదయినా అనుకో! నే నివాళనుంచి ఓ మహత్తరమైన ప్లాను అమలులో పెట్టబోతున్నాను. దానికి నీ సంపూర్ణ సహకారం అవసరం' అన్నాడు సుబ్బారావు గట్టిగా.

'నా సహకారం ఎప్పుడూ వుంటుంది

ప్రాణేశ్వరా! కాని ఈ ప్లానులన్నీ తర్వాత. ముందు సామానులన్నీ సర్దటంలోనూ, ఈ వస్తువుల్ని కాస్త సంసారయోగ్యంగా పెట్టటంలో నీ సహకారం నా కవసరం. నిన్నటినుంచి వంచిన నడుం నిత్తకుండా పని చేసినా సగం కూడా కాలేదు.'

'ఈ పనులన్నీ తర్వాత మెల్లిగా చేసుకోవచ్చు బాలామణీ! నేను చెప్పబోయేది అత్యవసరమయిన సంగతి. ఇట్స్ బర్నింగ్ ప్రాబ్లమ్.'

'అన్నట్టు బర్నింగంటే గుర్తొచ్చింది. అవతల గిన్నె స్టవ్ మీదుంది. ఇప్పుడే వస్తా' అంటూ వంటింటి వైపు వెళ్ళింది సుజాత.

సుబ్బారావు బరువుగా నిట్టూర్చాడు. 'ఏమిటీ పిల్లకి నే నంటే అంత నిర్లక్ష్యం. సాక్షాత్తు మహావిష్ణు వంతటి అరడుగుల పతిదేవుడు ఓ మహత్తరమైన ప్లాను చెప్పబోతుంటే, అర్జెంట్ ఓ వెధవ గిన్నె మాడి పోతుందని, వెళ్ళిపోతుందా! సంసారం పెట్టి ఇంకా మూడు రోజులయినా పూర్తి కాలేదు కదా. ఇద్దరం ఒకళ్ళ నొకళ్ళ నాలుగేళ్ళపాటు ఆరాధుకుని వుండవచ్చు. అయితే మాత్రం ఇప్పటినుంచే ఇంత అలక్ష్యం అయితే ఎలా? ఈ పిల్లని ఇప్పటినుంచే దార్లో పెట్టాలి' అనుకున్నాడు.

'సుజా! సుజా!'

'అబ్బబ్బబ్బ' అంటూ సుజాత వచ్చి సుబ్బారావు ఎదురుగా నిలబడింది.

'చూడు నీలవేణీ, నీ కిప్పటినుంచే భర్తంటే అందులోనూ అరడుగుల భర్తంటే అలక్ష్యం, నిర్లక్ష్యం ఇత్యాదులు మంచివి కావు.'

సుజాత మెల్లిగా సుబ్బారావు ప్రక్కన మంచం మీద కూర్చుంది. మెల్లిగా అతడి జుట్టు సవరించి, 'కోపం వచ్చిందా నా రా...జా' అంది.

'ఇదిగో నువ్విలా నా రా...జా! అంటే నాకు అదేదో సినిమాలో జ్యోతిలక్ష్మి గుర్తొస్తుంది. [illegible] సరిగ్గా అనకేవూ. ఏమిటా మాడ్యులేషన్.'

'సరే మామా! సంగతేమిటో త్వరగా చెప్పు' అంది సుజాత అతడి గడ్డం నిమురుతూ.

సుబ్బారావు మెల్లిగా వెనక్కి జరిగాడు.

'నా ప్లాను ప్రకారం ఇక మీదట మనం ప్రతి చిన్న విషయానికీ ఊరికే ఇలా ఒకళ్ళ నొకళ్ళు కౌగిలించుకోకూడదు.'

'అయ్యో, అదేం పాపం.'

'అది అంతే.'

'చూడు నాథా! మన పెళ్ళయి మూడు నెలలు కూడా కాలేదు. ఈ మధ్యలో దాదాపు ఆరు వారాలపాటు నేను బెజవాడలోనూ, నువ్వు బెంగుళూరులోనూ దుర్భర వియోగం అనుభవించాం. సంసారం పెట్టి ఇవాళ్టికి మూడో రోజు. ఇప్పటినుంచే నువ్విలా వైరాగ్యం పొందటం బావులేదు. ఇక మనిద్దరి కౌగిలింతల సంగతంటావా, ఎండాకాలం వస్తే అదే తగ్గిపోతుందిలే. ఇంతకీ అసలు సంగతేమిటి?'

'అబ్బే, పెద్ద విషయమేమీ కాదులే. మనం మన కుటుంబాన్ని ఇప్పటినుంచే నియంత్రించుకోవాలి.'

'తెలుగు మాష్టారు క్లాసులో ఎన్నో సార్లు చెప్పారు. 'నాయనా సుబ్బారావూ, కాస్త తెలుగుభాషాపరిజ్ఞానం వృద్ధి చేసుకో బాబూ' అని. నువ్వింతేగా. ఇంతసేపూ నాకు ఉత్తరాలు, అందునా తెలుగులో ఉత్తరాలు రాయటంలో పుణ్యకాలమంతా గడిపావు.

సుబ్బారావుకి కొంచెం కోపం వచ్చింది.

'చూడు సుబ్బులక్ష్మీ, ఎప్పుడు నా తెలుగుకి సర్టిఫికేట్ ఇమ్మనలేదు. ఆట్టే మాట్లాడకుండా బంగారు తల్లిలా నేను చెప్పేది విను.'

'ఓ తాయిలం ఇస్తే వింటాను.'

'ఇదే నీకు చెప్పేది. ఇలా చీటికీ మాటికీ తాయిలాలు వగైరాలు మనకి పనికిరావు. మనం ఇప్పటినుంచే మన కుటుంబాన్ని నియ...కాదు పరిమితం చేసుకోవాలి.'

సుజాత నవ్వు పెదవుల్ని బిగపట్టి పైకి చూసింది.

సుబ్బారావు మూతి బిగించుకున్నాడు.

'చూడు రాజా, రైల్లో నీ కప్పుడూ చెప్తూనే వున్నాను. ఆ వేరుసెనక్కాయలు తినద్దని. పాపం వాడెలా బ్రతుకుతాడు అంటూ అర్ధరూపాయి కాయలు నువ్వొక్కడివే మహాయాసంగా లాగించావు. ఆ పైన అరడజను కాఫీలు. వెధవది పైత్యం చేసిందంటే చెయ్యదూ. ఉండు కొంచెం అల్లం రసం తెస్తాను.'

'సుజా! నువ్వేం కాదు. ఊరికే జోకు లెయ్యకు.'

'సర్లే, ఇదేనా నువ్వు చెప్పదలచు కున్నది. అయినా ఇప్పటినుంచే మనకి కుటుంబ నియంత్రణ ఏమిటి? విన్నవాళ్ళయినా వింటే నవ్విపోతారు. ముందు ఓ అరడజను మందిని పుట్టనీ, తర్వాత ఆలోచిద్దాం.'

'అరడజనా! ఏవరూ పిల్లులే.'

'అబ్బే! పిల్లలు.'

'వెర్రి పిల్లయ్యర్థని ముందే చెప్పాను. నే చెప్పేది సరిగ్గా విను. మనకి మరో రెండు మూడేళ్ళవరకూ పిల్లా పాపా వుండకూడదు. అప్పుడే వైవాహిక జీవితం సుఖప్రదంగా వుంటుంది.'

'అది సరే గురూ! ఈ రెండేళ్ళు ఏం చేద్దాం.'

'ఒకళ్ళ నొకళ్ళు అర్థం చేసుకుందాం! ప్రేమించుకుందాం.'

'ఒక్కటా రెండా నాలుగేళ్ళు ప్రేమించాం చాలదూ! ఏమిటీ ఒకళ్ళ నొకళ్ళు అర్థం చేసుకోవాలా. వెధవ పుస్తకాలు చదివి బుర్ర పాడు చేసుకోకు. ఈ అర్థం చేసుకోడాలు, పెళ్ళి తర్వాత ప్రేమించుకోడాలు వగైరా 'లవ్ ఎట్ ఫస్ట్ సైట్ అండ్ మారేజ్ ఇన్ నెక్స్ట్ మినిట్' వాళ్ళకి, మనకి కాదు. నేను [illegible] కట్టుకుంటున్నప్పటినుంచి నన్ను [illegible] కదా. ఇంకా అర్థం చేసుకోటం ఏమిటి నా మొహం.'

'నే చెప్పేది నువ్వు సరిగ్గా అర్థం చేసుకోవటంలేదు రాణీ' అన్నాడు సుబ్బారావు.

'ఆ చెప్పేదేదో రాత్రి వివరంగా చెప్పు. నాకిప్పుడు బోల్డంత పనివుంది.' అంటూ లేచి లోపలికి వెళ్ళిపోయింది సుజాత.

* * *

సుబ్బారావు ఓసారి బరువుగా నిట్టూర్చి తలగడ క్రిందనున్న పుస్తకం తీసి చదవటం మొదలు పెట్టాడు.

ఆ సాయంత్రం ఆఫీసునుంచి ఇంటికి వచ్చిన సుబ్బారావు చేతిలో పొడుగాటి కాగితం చుట్ట చూసి ఎదురుగా వెళ్ళి 'ఏమిటండి అది' అంది సుజాత.

'[illegible] 'ఒకే' అన్నమాట విన్నాను. [illegible] నువ్వు [illegible] దాలి. కనీసం [illegible] అయినా అప్పు [illegible] అలా నీ [illegible]'

'సర్లేవాయ్ ఇల్లాయ్ ఇంతకీ అదేమిటో

తెస్తా'

'చెప్పకో సుందరి'

'నా తలకాయ'

'కాదు బిలక్కాయ'

'పిల్లాపీచు ఇప్పటికుంచే వద్దన్న వాడివి నీక్కు బిలక్కాయ లెందుకు.'

'మనిద్దరం ఆడుకోటానికి'

సుజాత నవ్వింది. 'వెధవది మనిద్దరం ఆడుకోవాలంటే బిలక్కాయే కావాలా ఇంకేన్లి...'

'స్టాపిట్ నేను చెడు వినను.'

'చూడు సుబ్బారావ్ నువ్వు ఋష్య శృంగుడవటం ఏం బాలేదు.'

...............

'సరే అచుట్ట నీమిటి?' అంది సుజాత చెయ్యి ముందుకి చాస్తూ.

'లంకపు గాకుచుట్ట దిడీలక్స్ సూపర్ ఏకానమి స్పెషల్.'

'సరే వీధిలో కూర్చుని వచ్చేపోయే బంతిపువ్వుల్ని, సన్నజాజుల్ని చూసుకుంటూ తిరిగొద్దు కాల్చుకో ప్రక్కన ఓ సిసా కిరసనాయిలు, అరడజను అగ్గిపెట్టెలు పెడతాను. నీతో నాకేమిటి అవతల బోల్డు పనుంది నాకు' అంటూ సుజాత వెనక్కి తిరిగి పోయింది,

సుబ్బారావు ఆమె భుజాలు పట్టుకుని 'కోపం వచ్చిందా బంగారం' అని ఓ క్షణం తర్వాత ఏదో గుర్తువచ్చి చటుక్కున వదిలేసాడు.

సుజాత మాట్లాడలేదు.

సుబ్బారావు ఆ కాగితం చుట్ట సుజాత చేతిలో వుంచాడు.

ఆ కట్టవిప్పి లోపలి పోస్టర్స్ చూసి 'ఏమిటిది' అంది సుజాత.

'మరేమో మల్లేశ్వరం రోడ్డుమీద ఓ సూటు వేసుకున్న పెద్దమనిషి జనాన్ని ఆపి లెక్చరిస్తున్నాడు. అతగాడు వింత చెపుతున్న జనం వినిపించుకోకుండా వెళ్ళిపోతున్నారు. నేను రెండు నిముషాలు అతగాడి లెక్చర్ విన్నానని అతగాడు బోల్డంత సంతోషించి, నేను అడగకుండానే నాకీ పోస్టర్లన్నీ ఇచ్చి 'నీ బెడ్‌రూమ్‌లో వుంచు నాయనా శుభం కలుగుతుంది అన్నాడు.

'వెధవ విశ్లేయకు నీటన్నిటి కోసం ఫ్యామిలీ ప్లానింగు ఆఫీసుకి వెళ్ళావా!'

'నామాట నమ్మురాణీ! అక్కడ నా

# సుబ్బారావు...

ఫ్రెండ్ హనుమంతు పనిచేస్తున్నవిషయం నీకు తెలుసుకదా. వద్దంటున్నా వినకుండా ఇవన్నీ నాకిచ్చి 'పట్టుకెళ్ళరా బాబూ పని కొస్తుంది' అన్నాడు.

'అంటాడంటాడు తనేమో ప్రతీ సంవత్సరం పెళ్ళాంచేత పిల్లల్ని కనిపిస్తున్నాడు అందులోనూ కవలల్ని. పెళ్ళయి నాలుగేళ్ళు పూర్తి కాలేదు అప్పుడే ఓ వాలీబాల్ టీము తయారు చేశాడు. పైగా ఇతరులకి ఫామిలీ ప్లానింగు గురించి బోధిస్తాడా ఈసారి కనిపించనే కడిగేస్తాను.'

...............

'ఇంతకీ ఈ పోస్టర్లన్నీ మన శయన మందిరంలో అలంకరించటానికేనా'

'అందుకు సందేహమా ప్రేయసీ.'

...............

'చూడండీ! ఈ వెర్రిబాగా మీ తల కెక్కింది, ఎవరయినా బెడ్‌రూంలో మర్ఫీ బేబీ కాలండరో, గ్లాక్సో బేబీ కాలండరో తగిలించుకుంటారు.

కాస్త రసికులయితే ఏ ప్లేబాయ్ పినప్సో వుంచుకుంటారు; అంతే కాని ఇదేమిటి. ఎర్ర త్రికోణం బస్ దోయాతీన్‌బస్ ఇవా పోస్టర్లు' అంది సుజాత కాఫీ ఇస్తూ.

'సద్వర్ధం చేసుకో సుబ్బులక్ష్మి' అన్నాడు సుబ్బారావు కాఫీ తాగుతూ. కాఫీ పూర్తిచేసి 'సుజా బెడ్‌రూం డెకొరేషన్‌లోనీ పతి దేవుడికి సాయం చేస్తావా' అన్నాడు.

'చూడునాథా' అంది సుజాత సీరియస్‌గా

'ఊ!'

'నీ కష్టాలలో, సుఖాలలో పాలుపంచుకుంటానని పెళ్ళిలో చెప్పాను కాని, నీతో కలిసి ఇటువంటి తలతిక్కపనులు చేస్తానని చెప్పలేదు.'

సుబ్బారావు నిట్టూర్చి, పోస్టర్లందుకుని సుజాత కేసి ఓ మారుచూసి 'దైవమా దైవమా వింత భాగ్యము' అని పాడుకుంటూ బెడ్‌రూమ్‌లోకి నడిచాడు.

* * *

రాత్రి భోజనాలయ్యాక సుబ్బారావు బెడ్‌రూంలో కూర్చుని ఏదో చదువుకుంటున్నాడు.

వంటింట్లో పని ముగించుకుని సుజాత ఆగదిలోకి వచ్చింది. లోపలికి వచ్చి చుట్టూ ఓసారి చూసి ఉసూరంటూ మంచంమీద కూలబడింది.

సుబ్బారావు ఫామిలీ ప్లానింగ్ టెక్నిక్స్ పుస్తకం చదువుతున్నాడు.

సుజాత రేడియో ట్యూన్‌చేసింది. వివిధ భారతిబెంగుళూరు కేంద్రం నుంచి ఏదో అడ్వర్టైజ్‌మెంటు వినవస్తూంది. 'మక్కళజననద సంఖ్య అంతరాయ్యా...సులభ ఉపాయ నిరోద్ కేవల హనునైదు పైసెకే మూరు' టక్కున రేడియో ఆపింది సుజాత.

'సంసారం అంటే ఏదో హాసీ హోప్యాలా వుంటుందనుకున్నాను కాని ఇన్నిలా ఫామిలీ ప్లానింగ్ సెంటర్లో పడేస్తావనుకోలేదు' అంది సుబ్బారావు నుద్దేశించి.

'ఇప్పుడే మాయింది స్వీట్‌హార్ట్' అన్నాడు సుబ్బారావ్ పుస్తకంలోంచి తలెత్తి.

'ఏమవ్వాలా! నీ వెర్రితో నాకు కూడా వెర్రెత్తుతూంది.'

'మంచిదేగా. ఇద్దరం ఏకం భార్యాభర్తలనిపించుకుంటాము.'

'అవును. ఇద్దరం చక్కగా మెంటల్ హాస్పిటల్లో కాపురం పెట్టొచ్చు.'

...............

...............

'సుజా' అన్నాడు సుబ్బారావు.

'ఊ.'

'ఇవాళ్టినుంచి నీకు ఫామిలీ ప్లానింగు టెక్నిక్‌ల మీద ఉపన్యాసాలివ్వదలిచాను. నువ్వు బుద్ధిమంతురాలిలా నా ఉపన్యాసాలు వినాలి. ఈ విషయంలో నీకు బొత్తిగా పరిజ్ఞానం లేదు.'

'నాథా' అంది సుజాత.

'వద్దనకు. నా ఉపన్యాసం తాలూకు మూడ్ పోతుంది.'

'అది సరే, నే నిక్కడకు రాకముందు రెండు నెలలపాటు నువ్వు రోజూ ఏం చేసే వాడివి.'

'ఏం?'

'అబ్బే! ఊరికే అడిగాను.'

'నీకు దస్తాల దస్తాలు ఉత్తరాలు వ్రాసేవాడివి.'

'ఆ పైన.'

'అప్పుడప్పుడు అలా స్నేహితుల ఇళ్ళకి వెళ్ళేవాడివి.'

(34వ పేజీ చూడండి)

'శివరావ్ స్నేహితుడే'

'ఏమిటీ ప్రశ్నలు. అదేదో డిటెక్టివ్ నవలలో లాయరో విశాలాక్షిలా అడుగుతున్నావు.'

'అది సరే శివరావ్ స్నేహితుడు'

'ఉన్నార్లే ఇద్దరు ముగ్గురూ హాను మంతు వగైరాలు'

'ఆది సంగతి' అంది సుజాత సంగతి తేల్చేస్తూ.

'ఏమిటా సంగతి' అన్నాడు సుబ్బారావు.

ఆ హనుమంతుడి కొంపకి అస్తమానూ వెళ్ళి అతని కోతిమూకన్నీ, అతని బ్రతుకుని చూసి నీకు సంసారం పై విరక్తి పుట్టింది. అప్పైన ఆ శాస్త్రి నీకె ఫ్యామిలీ ప్లానింగు గురించి దిట్టిగా పాఠాలు చెప్పేసి వుంటాడు దానితోటి నువ్వు మరీ సన్యాసి వయిపోయావు.'

'అపార్థం చేసుకోకు రాణీ' అన్నాడు సుబ్బారావు, తర్వాత 'నా మూడ్ పాగొట్టకు ఉపన్యాసం ఇవ్వకే' అన్నాడు.

'అయినా నీకు ఉపన్యాసాల పిచ్చి పట్టిందేమిటి, కాలేజీలో ఎప్పుడూ ఉపన్యాసా లివ్వటం. అటువంటివి వినటం చేసేవాడివి కాదుకదా'

'టాపిక్ మార్చి నా మూడ్ చెడ గొట్టకు.'

సుజాత మాట్లాడలేదు.

'ఈనాడు భారతదేశాన్ని కదలిస్తున్న సమస్య జనాభా సమస్య, మన జనాభా విపరీతంగా పెరిగి పోతుండటంవల్ల మన జీవన ప్రమాణం రోజు రోజుకీ దిగజారి పోతూంది. మనకి తినటానికి తిండి కట్టుకో డానికి బట్ట కరువవుతూంది.'

'శుభ్రంగా భోజనంచేసి ఇవేంమాటలు? ఇక కట్టుకోడానికి బట్ట అంటావా! వీలైత తక్కువ గుడ్డ చుట్టుకుంటే అంత ఫ్యాషన్.'

'మధ్యలో అడ్డుపడకు సుబ్బులక్ష్మీ చెప్పేది వింటుండు.'

...............

'కాబట్టి మనదేశం అభివృద్ధి చెందా లంటే మన కుటుంబాన్ని పరిమితం చేసుకోవాలి.'

'మన కుటుంబం ఒక్కటే నియంత్రి చేంచుకుంటే చాలేమిటి. మీ హనుమంతు గారి కుటుంబం లాంటి వాటి సంగతేమిటి?'

# సుబ్బారావు...

(16వ పేజీ తరువాయి)

'వాటి సంగతి తర్వాత ఆలోచిద్దాం... ఒక వ్యక్తి తను ఎంత మందిని సరిగ్గా పోషించగలడో అంత మందినే కనాలి. వాళ్ళని పరిగ్గా పెంచాలి.'

'ఏ కొచ్చేజీతంలో నువ్వు విక్షేపంగా అరడజను మందిని పోషించ వచ్చోయ్ అప్పారావ్! ఆ పాలవాడిని చూడు. పది మందిని మూడు గేదెలమీద సంపాదనతో పోషిస్తున్నాడు. మా బాబయ్యని చూడు. ప్లీడరు గుమాస్తా ఉద్యోగంతో ఎనిమిది మంది ఆడపిల్లలకి పెళ్లిళ్లు చేశాడు. నలుగురు కొడుకులకి చదువులు చెప్పించాడు.'

...............

సుబ్బారావు మూడ్ పెళ్ళిగా మాను తూందని గ్రహించి నవ్వింది సుజాత. సుబ్బారావు మళ్ళీ మొదలు పెట్టాడు.

'కుటుంబ నియంత్రణ వల్ల, ఎటా కాన్పులు వుండక పోవటంవల్ల స్త్రీ ఆరోగ్యం బాగుంటుంది.'

'ఇప్పుడా పాలిదాని ఆరోగ్యానికేం డోకా వచ్చింది. ఎనిమిది మందిని కన్నా 'రాక్వెల్ వెల్ఛ్'లా వుంది. ఇక మా పిన్నిని చూడు. డజను మందిని కన్నా, ఇంత వయసొచ్చినా గుండిగని సునాయాసంగా వార్చి వడ్డించ గలదు.

'సుజా' అన్నాడు సుబ్బారావు.

'ఎం ప్రియా' అంది సుజాత ఏదో పత్రిక తీసుకుంటూ.

'ఇంతటి చక్కటి ముక్కు, విశాల నేత్రాలు, పొడుగైన జుట్టు వగైరాలన్నీ నీకిచ్చిన భగవంతుడు కుటుంబ నియంత్రణంటే కాస్తయినా ఆసక్తి ఉంచలేదేమా అని బాధపడుతున్నాను.'

'నిన్ను సృష్టిస్తున్న సమయంలో బ్రహ్మముట్టూ పిల్లదేవుడు ఊరికే గొడవ చేస్తూ వుండి వుంటాడు. నిన్ను సృష్టిస్తున్నప్పుడు గురుడు కాస్త లైట్ మూడ్‌లో వుండి వుంటాడు.'

సుబ్బారావు పుస్తక పఠనంలో దీర్ఘంగా మునిగి పోయాడు.

'నాధా శలవిస్తావా' అంది సుజాత కాసేపు అయ్యాక

'మూడు రాణీ నీకు కుటుంబ నియంత్రణ గురించి పూర్తి పరిజ్ఞానం కలిగే వరకూ నేను బ్రహ్మచర్యం అవలంబిస్తాను. కాబట్టి మువ్వా మూలు సేసిమూలి.'

'సరే నీ యిష్టం అంది సుజాత తన మంచంమీద కూర్చుని విరహము కూడా మధురము కాదా...' అని కూని రాగం తియ్యటం మొదలు పెట్టింది.

'నువ్వెన్ని పాటలు పాడినా లాభంలేదు. నేను నీకు చెప్పే పాఠాలు పూర్తి కావాలి! ఆ తర్వాత నేను అడిగే ప్రశ్నలకి నువ్వు సమాధానాలు చెప్పి ఆ పరీక్షలో పాసవ్వాలి'

సుబ్బారావు తన మంచంమీద పడుకుని కాసేపట్లో గాఢంగా నిద్రపోయాడు. సుజాత లేచి అగదిలో లైటార్పి బెడ్‌రూంలైటు వెలిగించి ఆ వెలుగులో గాఢంగా నిద్రపోతున్న సుబ్బారావుని చూసి 'పిచ్చి మానవుడు' అనుకుంటూ తన మంచం దగ్గరకి నడిచింది.

* * *

'సుజా! నీకివాళ ప్రిన్సిపుల్స్ ఆఫ్ బర్త్ కంట్రోల్ చెప్తాను' అన్నాడు సుబ్బారావు మర్నాడు రాత్రి.

'చెప్పనాదా నేను వద్దన్నానా.'

'వీటిలో ముందుగా చెప్పవలసినవి వేసెక్టమీ అండ్ సాల్పింజెక్టమీ మొదటిది మగవాళ్ళకి చేసే ఆపరేషన్. రెండోది ఆడవాళ్ళకి చేసేది. మగవాడి ఆపరేషన్ సులభం ఆడవాళ్ల ఆపరేషన్ పురిటి సమయంలో చెయ్యటం సులభం.'

'నువ్వు మెడిసన్ చదివుండాల్సింది.'

'నిన్ను కామెంట్లు పాస్ చెయ్యమనలేదు. చెప్పేది విను' అన్నాడు సుబ్బారావు.

'ఊ చెప్పు' అంది సుజాత.

'తర్వాతి పద్ధతి కండోమ్‌లు'

'కండోమ్‌లంటే గుర్తు వచ్చింది. ఈ ఫస్ట్‌కి నాకు హైడ్రోలిక్ కుక్కర్ కొనాలి'

'అదేదో కథలో వ్రాసినట్టు స్వాములారి పెళ్ళికి రహీం సాయిబు తద్దినానికి లంకె కలుపుతా వేమిటి'

'అన్నట్టు ఆ కథ వ్రాసినాయనెవరు.'


'ఎవరో ఒకరు ముందునే చెప్పేది విను'

'నాకు నిద్రవస్తోంది'

'నిద్ర పట్టడంలేదు డార్లింగ్' అంటూ ఊరికే ఉత్తరాలు వ్రాసేదానివి కదా, ఇప్పుడేంటా నిద్రొచ్చింది.'

ముస్తాబయి వస్తుంది!
**చిలక**
(శృంగార కథల మాస పత్రిక)
మీ అభిమాన శృంగార రచయిత
విశ్వమోహన్ ఆధ్వర్యంలో
వివరములకు:
**చిలక**
54-ఉస్మాన్ రోడ్డు
మద్రాసు-17

**వాయిదాలపద్ధతిపై ట్రాన్‌సిస్టర్**

ప్రపంచ ప్రఖ్యాత పెదర్ ప్రూఫ్ మన్‌హార్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్ ఇప్పుడు నెలకు రు. 5

చెల్లింపు పద్ధతిపై లభించును. 5 యేండ్ల గ్యారంటీ ఇవ్వబడును. ప్రత్యేక తగ్గింపు ధర ఒక నెల వరకు మాత్రమే. నేడే వ్రాయండి.

VIJAY SALES (WAPM)
Arjun Nagar, New Delhi-16.

**జ్యోతిష గ్రంథము**
శ్రీ దివాకరుని వేంకటసుబ్బారావుగారిచే రచింప బడి, ఆంధ్రపత్రికను గత పది మాసాలుగా ప్రకటింపబడిన 'గ్రహ సంబంధములు' గ్రంథరూపంగా వెలువడింది. ఇందు నవగ్రహ సంబంధజనిత ఫలములు, ద్రేక్కాణ ఫలములు, రాహు కేతుల సంపూర్ణ ఫలదాన క్రమాదులు, గోచార విశేషాంశము లున్నవి.
వెల రు. 10/-. పోస్టేజి రూ. 1—35.
వీరిచే రచింపబడిన 'శ్రీరామావతారము' అన్ని న్యూస్ లైబ్రరీలకు ఉచితంగా పంప బడును. ఖర్చులకై రూ. 2 మాత్రం పంపండి.
ప్రాప్తిస్థానం: 7. చక్రపాణి వీధి,
మద్రాసు—33.

**35 సం॥ అనుభవం**
**వరి బీజము బుడ్డలు బీజకుట్టు మొదలగు వ్యాధులకు ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును**
**రే అండ్ కో ఆసుపత్రి**
గౌలిగూడ సిటీ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర.
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

# సుబ్బారావు...

'అప్పుడు యిది వేరునాయినా. కొత్త పెళ్లి ఇద్దరం చెరోచోట వుండటం. విరహం ఇత్యాదులతో విడదవట్టేది కాదు.'

'అదివరే నే చెప్పేదివిను'

సుజాత ఆవులించింది.

'డూచింగ్ మరో పద్ధతి'

'పేరేం బావులేదు.'

అప్పైన బర్త్ కంట్రోల్‌కి ఉపయోగ పడే మరికొన్ని రసాయన సాధనాలు పెస్సరీస్ వగైరాలు వున్నాయి.

...............

'అన్నికంటే బెస్ట్' సేఫ్ పిరియడ్ 'పద్ధతి' ఈ ఛార్ట్ చూడు' అంటూ సుబ్బారావు ఓ ఛార్ట్ తెరిచాడు.

'మిగతావాటితోపాటు దీన్ని కూడా ఆ గోడకి తగిలించు. ఇదేదో కాలెండర్‌లా వుంది. నా పాలి పద్దుకి పనికొస్తుంది' అంది సుజాత మరోసారి ఆవలిస్తూ.

'సరే, ఇవాళ్టికి నిద్రపో. రేపు మరి కొన్ని సంగతులు చెప్తాను. వినటం ఒక్కటే సరిపోదు. రేపటినుంచి నేను కొంపలో లేనప్పుడు కూర్చుని గోళ్ళు గిల్లుకోకుండా ఈ పుస్తకాలు చదువు.'

'ఆ తర్వాత ఇద్దరం ప్రచారం ప్రారంభిద్దామా' అంది సుజాత నిద్ర కుపక్రమిస్తూ.

సుబ్బారావు మాట్లాడలేదు.

* * *

'ఇవాళ సాయంత్రం హనుమంతు, వాడి శ్రీమతి మన ఇంటికి వస్తారు' అన్నాడు సుబ్బారావు మర్నాడు ఆఫీసుకి బయలు దేరుతూ.

'హతోస్మి! కుటుంబ నియంత్రణ తాలూకు లెక్చరివ్వటానికి కాబోలు, అవునా నాథా' అంది సుజాత.

'కావచ్చు.'

'రానీ నువ్వు ప్రసాదించిన ఈ మహత్తర పరిజ్ఞానంతో వాళ్ళని తారెత్తించేస్తాను.'

సుబ్బారావు స్కూటర్ స్టార్ట్ చేశాడు.

'సాయంత్రం త్వరగా వస్తావు కదా' అంది సుజాత.

'యస్ డియర్' అన్నాడు సుబ్బారావు.

* * *

'సారీ బ్రదర్! ఆలస్యమయిపోయింది. ఆఫీసు వదిలేసమయానికి హెడ్‌క్లర్క్‌కు గుండెపోటు వచ్చింది. అతగాడిని హాస్పిటల్లో చేర్పించి ఇలా వస్తున్నాను. చాలసేపయింది మీరు వచ్చి' అన్నాడు సుబ్బారావు ఇంట్లోకి వస్తూ.

'చాలాసేపయింది' అన్నాడు హనుమంతరావు.

'మీకు బోర్ కొట్టి వుంటుంది, సారీ బ్రదర్.'

'బోరు కొట్టలేదు. వచ్చినప్పటినుంచి అందరం హడావుడిగానే వున్నాం.'

'ఏమయింది?' అన్నాడు సుబ్బారావు.

'మీ ఆవిడ కాస్త హడావుడి చేసింది అంతే.'

'సుజాత కేమయింది.' అంటూ లోపలికి వెళ్ళబోయాడు సుబ్బారావు.

'మరేం లేదు బ్రదర్. అది పేమరలో చిన్న ప్రమాద సూచన' అన్నాడు హనుమంతరావు.

ఇంతలో హనుమంతు తాలూకు జూనియర్ ఎర్ర త్రికోణం పోస్టర్ తీసుకుని హాల్లోకి వచ్చి దానిని తిరిగ్గా చింపి పోగులు పెట్టడం ప్రారంభించాడు.

సుబ్బారావు తన బెడ్‌రూంలోకి వెళ్ళి ఓమారు చుట్టూ కలియ చూసాడు ఆ గది స్వరూపం పూర్తిగా మారిపోయింది. గదిలో మర్ఫీ బేబీ, గ్లాక్సో బేబీలు చిరునవ్వులు చిందిస్తున్నారు.

'నీకు ఇంత బోధించినా ఫలితం దక్కనిచ్చావు కాదు. ఏమయినా బ్రదర్ నువ్వు జాగ్రత్త తీసుకోపోతే మీ ఇల్లూ మా యిల్లులాగే కిష్కింధ అయిపోతుంది' అన్నాడు హనుమంతు ఆ గదిలో ప్రవేశిస్తూ.

అదే సమయానికి హనుమంతుడి శ్రీమతి శకుంతల, సుజాత ఆ గదిలో ప్రవేశించారు.

'ఏమిటీ మనిల్లు కిష్కింధా. ఇంటికి పదనండి. మీకేవాళ మూడింది' అంది శకుంతల.

సుబ్బారావుకి అంతా అయోమయంగా

వుంది!

'వస్తాం బ్రదర్. ఇప్పటికే చాలా ఆలస్యం అయింది. ఇంట్లో ఈ పాటికి... విందుకులే' అని ఓమారు శకుంతలకేసి చూసి 'వస్తాం మరి ఈసారికేదో అయిపోయింది. ఇకమీదయినా జాగ్రత్తగా వుండు' అన్నాడు హనుమంతు.

సుబ్బారావు సుజాతకేసి చూసాడు.

సుజాత తల దించుకుని నవ్వుతూంది.

'అత్తయ్యా! నువ్వు చెప్పినట్టు ఆ కాగితాలన్నీ చింపేశాను నాకు మరి పెళ్ళెప్పుడిస్తావ్' అన్నాడు హనుమంతు తాలూకు జూనియర్.

సుజాత నవ్వేసింది.

'సుజాతని ఇక మీదట జాగ్రత్తగా చూసుకోండి' అంది శకుంతల సుబ్బారావుతో.

భార్య, కొడుకులతో హనుమంతు ఇంటికి బయలుదేరాడు.

వాళ్ళని సాగనంపి ఇంట్లోకి వస్తూ 'ఏమిటిది సుజా' అన్నాడు సుబ్బారావు.

'ఏమిటేమిటి?' అంది సుజాత.

'అదే ఈ హంగామా అంతా.'

'ఇందులో హంగామా ఏముంది. అంతా ప్రకృతి సిద్ధం.'

సుబ్బారావు ఏదో ఆలోచిస్తున్నాడు.

'ఇక మీద నీ పాఠాలు వుండవు. ప్రాణానికి హాయిగా వుంటుంది.' నిట్టూర్చింది సుజాత.

'అసలింతకీ ఇదెలా జరిగింది?' అన్నాడు సుబ్బారావు డిటెక్టివ్‌లా.

'అవును మరి పెళ్ళయిన పది రోజుల వరకూ నీకు కుటుంబ నియంత్రణంటే తెలీదు కదా. హనీమూనంటూ హైద్రాబాదంతా తిప్పించావు.'

'అంత మాత్రానికేనా' అన్నాడు సుబ్బారావు దిగులుగా.

'అవును డియర్! వుయ్ ఆర్ టూ ఫెర్టైల్' అంది సుజాత సుబ్బారావు మెడ చుట్టూ చేతులు వేస్తూ.

సుబ్బారావు ఆమె చేతులు తీసెయ్యబోయి, ఆ ప్రయత్నం విరమించుకుని ఏం చెయ్యాలో తోచక నీరసంగా నవ్వాడు. ●

# మాస్కోలో 'మానవుడు - దానవుడు'

'పిట్టకొంచెము – కూత ఘనము' అన్నట్టు, చిన్నపరెడ్డి వయస్సులో చిన్నవాడైనా, చేసేపనుల్లో పెద్దవాడనిపిస్తాడు. ఏ పని చెయ్యాలన్నా మనో ధైర్య, స్థైర్యాలతో ముందడుగు వేస్తాడు. మాటలతో మభ్య పెట్టడు. చేతలతో మరీ చేసి చూపిస్తాడు.

ఇటీవల మాస్కోలో జరిగిన అంతర్జాతీయ ఫిలిం ఫెస్టివల్‌కు, రష్యా ఆహ్వానం పై పయనమయ్యాడు యం. యస్. పట్టభద్రుడు చిన్నపరెడ్డి విదేశయానాన్ని విజయవంతంగా ముగించుకొచ్చి, ఆదేశంలో తాను చూసిన వింతలు, విడ్డూరాలను, వారి ప్రవర్తన, పద్ధతులను ఇలా వివరించారు:

'క్రెమ్లిన్ భవనం, రెడ్ స్క్వేరు, పరిశుభ్రమైన, విశాలమైన రోడ్లు, ఆకాశాన్నంటే భవనాలు, రంగు, రంగుల విద్యుద్దీపాలు, ఇవన్నీ చూస్తుంటే రెండు ప్రపంచ యుద్ధాలలో దెబ్బతిన్న రష్యాదేశం ఇంతటి ప్రగతిని ఎలా సాధించిందా. అనిపించింది' మనిషి బ్రతకడానికి కావల్సిన తిండి, గుడ్డ, వసతి—అవన్నీ సాధించారు ఆదేశ ప్రజలు. కొన్ని దేశాల్లోలాగా విపరీతంగా, విశృంఖలంగా కనిపించే ఫ్యాషన్లు కనిపించవు అక్కడ. మన జీవితానికి, వారి సాంఘిక జీవితానికి దగ్గర సంబంధమున్నట్లు అనిపిస్తుంది. వృద్ధులకు వసతి సౌకర్యాలు ప్రభుత్వమే కల్పిస్తుంది. కాలాన్ని వృధా చేయరు ఎవరికి తగ్గ పని వారు చేస్తారు.



పి. చిన్నపరెడ్డి

రోడ్‌సైడ్ రోమియోలు, రౌడీయిజాలు జూదశాలలు మన కండ్లకు కన్పించవు. ఆహారపుటలవాట్లలో పెద్దగా మార్పులేవీ కన్పించవు. రష్యావాళ్ళు ఎక్విప్‌మెంటు యివ్వడానికి అంగీకరించారు గనక, మన ప్రభుత్వ సమ్మతిని తీసుకుని విజయవాడలో స్టూడియో నిర్మించడానికి పూనుకొంటాను. రష్యావాసులు స్నేహ ప్రియులు. ఎదుటి వార్ని ఆప్యాయత, అనురాగంలతో ఆదరిస్తారు. కట్టుబాటు, క్రమ శిక్షణలకు ప్రాధాన్యత నిస్తారు. రష్యాను భూతల స్వర్గం అని అనలేను. ఎవరికి తగ్గ సమస్యలు వాళ్ళకుంటాయి. ప్రభుత్వం జాతీయ సంపదను సాధ్యమైనంత వరకు సద్వినియోగ పరచడానికే ప్రయత్నిస్తుంది. ప్రతి మనిషి తన కనీసపు అవసరాల కోసం అంగలార్చవలసిన అవసరంలేదు, పేద్ద, ధనిక, ఎక్కువ, తక్కువ అన్న తారతమ్యాలు లేవు. చదువుకోవాలను కొన్న వారికి ప్రభుత్వం తగిన వేతనాలకు, వసతులకు ఏర్పాటు చేస్తుంది. మనకున్నంత స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు వారికీ వున్నాయి. కాని వాటి వెనుక కొన్ని పరిమితులు, కట్టుబడులు వున్నాయంతే.' అన్నారు చిన్నపరెడ్డి.

'అంతర్జాతీయ చలన చిత్రోత్సవం సుమ్మారంగా, చూడ ముచ్చటగా ఏర్పాటు చేసారు. రష్యాలో కల్లా పెద్దదైన 'రూసీ' హోటల్లో వివిధ దేశాల ప్రతినిధులకు బస ఏర్పాటు చేసారు. అలా వివిధ వేష, భాషల ప్రజల మధ్య మసలుతుంటే ప్రపంచమే నా చుట్టూ వున్నట్టు అన్పించింది' ప్రదర్శించిన చిత్రాలను గురించి వ్రాయాలంటే పేజీలు చాలవు. నా మట్టుకు నేను మరో ఛాన్సు తగిలితే, ఆదేశం వెళ్ళడానికి ఆనందంతో ఆయత్తమవుతాను' అని ముగించారు చిన్నపరెడ్డి. —శ్రీనివాస్ ●